# అభివృద్ధిని చూసి కూసుకుంట్లను గెలిపించాలి

- జడ్పీటీసీ వెంకటేశం
- ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం



గట్టుప్పల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గట్టుప్పల్, నవంబర్ 18 : ఉప ఎన్నిక తర్వాత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధిక నిధులు తీసుకొచ్చి మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రజలు కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్లకు మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం కోరారు. ఎమ్మెల్యే కూసుకుంట్లను గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. వారంతా మరో మారు సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే కూసుకుంట్లను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అవ్వారి గీతా శ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, నాయకులు బొడిగె వెంకటేశ్, బండారు చంద్రయ్య, మహేశ్, రమేశ్, అంజయ్య, శ్రీశైలం, రాజేశ్, శంకర్‌రెడ్డి, కిశోర్, పురుశోత్తం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## నాంపల్లిలో..

నాంపల్లి : మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో స్కాంలు తప్ప అభివృద్ధి శూన్యమని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్, నాయకులు జాల వెంకటయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ అండాలూ నరసింహ, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో టాప్

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెంలో మునుగోడు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎంపీటీసీ దాసరి మమతాగోపాల్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వూరె రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అధికార యావే తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నిత్యం ప్రజల మధ్యనే ఉండే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశిడి సురేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంకబుడ్డి మమతానర్సింహ, లోడె యాదయ్య, ఆకారపు శ్రీనివాస్, ఊరిపక్క మహేందర్, దేప శ్రీనివాస్, బండి యాదయ్య, నున్నగోపుల గిరి, మారయ్య, సత్తయ్య, ఎల్లయ్య, పెద్దులు, జంగయ్య, నర్సింహ, రమేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

చౌటుప్పల్, నవంబర్18 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు లక్కారంలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను, సీఎం కేసీఆర్ పాలనలో మునుగోడులో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కానుగు బాలరాజు, చుక్క యాదయ్య, గుండెబోయిన ఆంజనేయులు యాదవ్, పాశం వెంకన్న, ఎర్ర భుజంగం, ఊదరి వెంకటేశ్, గోరేమియా, షరీఫ్, సయ్యద్, కె. ముత్యం, కానుగు జంగయ్య పాల్గొన్నారు.



నాంపల్లి :నరసింహులగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మర్రిగూడ : శివన్నగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చౌటుప్పల్ : లక్కారంలో పచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి

# బీఆర్‌ఎస్ పాలనలోనే మునుగోడు అభివృద్ధి

- ఆ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతీరెడ్డి

చండూరు, నవంబర్18 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతీరెడ్డి అన్నారు. చండూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం మండలంలోని ఇడికుడలో స్రవంతి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కోవర్టు బ్రదర్స్ ఆగడాలను తట్టుకోలేక, మునుగోడు అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని నమ్మి తనతో పాటు చాలా మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారని, మిగిలిన వారు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. పార్టీలో చేరిన వారిలో రాపోలు నారాయణ, కట్ట అంజయ్య, పన్నాల లింగయ్య, బొమ్మరబోయిన వెంకటేశం, రహీంబాబా, రఫీ, కల్లెట్ల మారయ్య, గుంటి మధు, ఇడికుడ నరేందర్, ఇరిగి శంకర్, షేక్ చాంద్‌పాషా, కర్నాటి శ్రీనివాసులు, నక్కపోతు రాజు, సంతోష్, బొమ్మకంటి శేఖర్, సైదులుతో పాటు మరో 50 మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, మంచుకొండ కీర్తి సంజయ్, మాజీ సర్పంచ్ కలిమికొండ పారిజాతాజనార్దన్, నాయకులు తేలుకుంట్ల జానయ్య, రావిరాల నగేశ్, నెర్లకంటి రవికుమార్, శ్రీహరిచారి, చొప్పరి రవితేజ, పన్నాల శ్యామ్, బుచ్చాల ప్రవీణ్ పాల్గొన్నారు.



రాందాస్‌తండా ఉప సర్పంచ్ రవినాయక్‌కు గులాబీకండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీందర్‌రెడ్డి

# అన్ని వర్గాలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి

నాంపల్లి, నవంబర్ 18 : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని రాందాస్‌తండా ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రవినాయక్, వార్డు సభ్యులు, కార్యకర్తలు శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి రవీందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు అండగా ఉంటున్న బీఆర్‌ఎస్ పార్టీని మరో మారు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, ఎంపీటీసీ సప్పిడి రాధికా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సభావత్ సర్దార్‌నాయక్, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, బాశ్యానాయక్, సైదులు, పర్వతాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

- జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దే అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పగటి వేషాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆయనకు ఓటుతోనే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఆయన అసమర్థత వల్లే మునుగోడు నియోజకవర్గం వెనుకబాటుకు గురైందన్నారు. ఉప ఎన్నిక తర్వాతే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని, దీనిని కొనసాగించేందుకు ప్రజలు కారు గుర్తుపై ఓటేసి ప్రభాకర్‌రెడ్డిని మరోమారు గెలిపించాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ నల్ల యాదయ్య, ఎంపీటీసీలు శిలువేరు విష్ణు, దాసరి మమతాగోపాల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు పందుల పాండుగౌడ్, నాయకులు కారింగు నర్సింహ, వట్టికోటి శేఖర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగేందుకు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ

చండూరు, నవంబర్18 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వాటిని కొనసాగించేందుకు రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ కోరారు. శనివారం చండూరులో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ఆయనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నపర్తి శేఖర్, కొన్రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధికాశ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.